# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.
DASHANEWS
.COM

ఆదివారం
01 06 2025

సంపుటి 1 సంచిక 33

UDYAM /
TS-09-0148996



## విలేకరులు కావలెను

నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి ఆసక్తి గల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
ఆర్.సీ. ఇన్‌చార్జులు
మండల రిపోర్టర్లు
క్రైమ్ రిపోర్టర్లు

73375 46647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)

దశ




## బీఆర్ఎస్ బీజేపీలో కలిసే ప్రసక్తే లేదు: ఎమ్మెల్సీ

బీఆర్ఎస్ బీజేపీలో కలిసే ప్రసక్తే లేదని ఎమ్మెల్సీ మధుసూదనాచారి తేల్చిచెప్పారు బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుంది అనే కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు.

2



## 'రేవంత్ పాలనలో ప్రజలకే కాదు.. గోవులకు రక్షణ లేదు'

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలే కాదు మూగజీవాలు కూడా అల్లాడిపోయి ప్రాణాలు వదిలే పరిస్థితి వచ్చింది. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఒకేసారి 14 గోవులు మృతి చెందడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కళ్లకు కడుతోంది. రేవంత్ రెడ్డి సర్కార్ దేవాలయాలను పట్టించుకోవడం లేదని, గోశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని దీని ద్వారా స్పష్టమవుతోంది.

2



## 'రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు'

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలనీ జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

2

# గులాబీని దూరం పెట్టేసిన కవిత

- జాగృతి జెండాలనే కప్పారు తప్ప, బీఆర్ఎస్ జెండాలను వాడని కవిత
- ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారా? లేక మరిచిపోయారా?
- చర్చగా మారిన కండువాలు అంశం

మీరు మర్చిపోయానని చెబితే కేసీఆర్ క్షమిస్తాడు, కానీ తెలంగాణ సమాజం క్షమించదు,": కెసిఆర్ నినాదం



**దశ , హైద్రాబాద్ :** బీఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడినా, ప్రజల్లోకి వెళ్లి ఏదైనా కార్యక్రమాలు చేసినా, లేక పార్టీ కార్యక్రమాలు చేపట్టినా తప్పనిసరిగా ధరించేది బీఆర్ఎస్ కండువానే! ఈ విషయంలో సందేహం లేదు. ఏదైనా మర్చిపోతే తప్ప, లేకపోతే నాయకులు ఎంతటి వారైనా, ఎంత ఉన్నత పదవిలో ఉన్నా ఖచ్చితంగా కండువా వేసుకోవాలనీ గతంలో కేసీఆర్ కూడా ఆదేశించారు. అలా చేయకపోతే వారిని పార్టీ నాయకులుగా ఎలా గుర్తించాలని ఆయన కఠినంగానే హెచ్చరించారుదీనికి కారణం ఉంది. తొలి విడత ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత కొందరు ధిక్కార స్వరం వినిపించారు. అయినా పార్టీలోనే ఉన్నారు. కానీ వారు కండువాను విస్మరించారు. తద్వారా తమ నిరసనను పార్టీ నాయకుడికి చెప్పాలన్నదే వారి వ్యూహం అయి ఉండొచ్చు. కానీ కేసీఆర్ ఈ విషయంలో స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. "మీరు ఏం చేసినా కండువా వేసుకోండి. అదే మనకు గుర్తింపు. మీరు మర్చిపోయానని చెబితే కేసీఆర్ క్షమిస్తాడు, కానీ తెలంగాణ సమాజం క్షమించదు," అని అన్నారు.కట్ చేస్తే... తాజాగా కేసీఆర్ కుమార్తె కవిత కండువాను పక్కన పెట్టారు. గురువారం ఆమె మీడియాతో చిట్‌చాట్ చేసినప్పుడు కానీ, అదే సమయంలో కొందరు యువకులు తెలంగాణ జాగృతిలో చేరినప్పుడు కానీ, ఆమె వారికి జాగృతి జెండాలనే కప్పారు తప్ప, బీఆర్ఎస్ జెండాలను మెడలో వేయలేదు. తాను కూడా వేసుకోలేదు. వాస్తవానికి గులాబీ వర్ణంలో మెరిసిపోయే బీఆర్ఎస్ కండువాపై కేసీఆర్, కారు గుర్తులు ముద్రించి ఉంటాయి. వీటిని ధరించడం నాయకులు గౌరవంగా కూడా భావిస్తారు.ఇక తాజాగా మంచిర్యాలలో పర్యటిస్తున్న సమయంలో కూడా కవిత బీఆర్ఎస్ కండువాను పక్కన పెట్టారు.

..మిగతా 2వ పేజీలో →



# ఈటెల, హరీష్ భేటీ

## కాళేశ్వరం వ్యవహారమేనా...?

**దశ ,హైదరాబాద్:** కాలేశ్వరం కమిషన్ ఎదుట వీరంతా కూడా హాజరవుతారని వార్తలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాజకీయాలలో సంచలనం నెలకొంది. అయితే దీనికంటే ముందు ఇటీవల ఎర్రవల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో హరీష్ రావుతో కెసిఆర్ భేటీ అయ్యారు. గంటలపాటు మంతనాలు జరిపారు. ఆ తర్వాత విశ్రాంత ఇంజనీర్లతో కూడా భేటీ అయ్యారు. నాడు కాలేశ్వరం ఎత్తిపోతల పథకంలో చోటుచేసుకున్న పరిణామాలపై చర్చించారు. అయితే మొదట్లో కాలేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు కేసిఆర్ హాజరుకాబోరని గులాబీ మీడియా వార్తలు ప్రచురించింది. ఆ తర్వాత కేసీఆర్ మనసు మార్చుకోవడంతో.. ఆయన విచారణకు హాజరవుతారని చెప్పింది. ఇక హరీష్ రావు, కెసిఆర్ భేటీ కావడం సంచలనం సృష్టించింది. అయితే దీనికంటే సంచలనమైన వార్తను.. సంచలనమైన విషయాలను వెల్లడించారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.నాటి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ కు కూడా కాలేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మొన్న షామీర్ పేట లోని ఓ వ్యవసాయ క్షేత్రంలో హరీష్ రావు, ఈటల రాజేందర్ రహస్యంగా కలుసుకున్నారని పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు..

..మిగతా 2వ పేజీలో →



# లక్షకు లక్ష అంటూ చీటింగ్

- నిజమేనని నమ్ముకుని ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకున్న బాధితులు
- చింతల్, గణేష్‌నగర్‌లో 'ది పెంగ్విన్ సెక్యూరిటీస్ వ్యవహారం

**దశ, హైదరాబాద్:** స్టాక్ మార్కెట్లో డబ్బుల పంట పండుతోంది.. లక్ష పెడితే.. కొద్ది రోజుల్లోనే లక్ష వస్తాయి.. లక్షకు లక్ష అని ఓ కంపెనీ ఆశచూపడంతో అమాయకులు నిండా మునిగిపోయారు. నిజమేనని నమ్ముకుని ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకుని సంపాదించుకున్న సొమ్ము, మరికాస్త అప్పులు చేసి పెట్టుబడిగా పెట్టారు. ఇప్పుడు తమకు న్యాయం చేయాలని పోలీసుల వద్దకు పరుగులు పెడుతున్నారు. మేడ్చల్ జిల్లాజీడిమెట్ల పియస్ పరిధిలోని చింతల్ లో కొద్ది రోజుల కిందట ది పెంగ్విన్ పేరుతో ఓ కంపెనీ ఏర్పాటయింది.

తాము స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చేస్తామని .. ప్రచారం చేసుకుంది. తమ వద్ద పెట్టుబడి పెడితే లక్ష రూపాయలకు లక్ష లాభం ఇస్తామని చెప్పి 1,500మంది కస్టమర్ల వద్ద 150 కోట్లు వసూలుచేశారు. ఇప్పుడు లక్షకు లక్షకాదు కదా..అసలు కూడా ఇవ్వకుండా పరారయ్యారు. మోసపోయామని గ్రహించి జీడిమెట్ల పియస్ కి భాదితులు క్యూ కట్టారు. చింతల్, గణేష్‌నగర్‌లో 'ది పెంగ్విన్ సెక్యూరిటీస్' అనే పేరుతో కొందరు ఒక సంస్థను ఏర్పాటు చేశారు.

కాస్త హైఫైగా ఏర్పాటు చేసిన సంస్థ గురించి అక్కడి స్థానికుల్లో గొప్పగా ప్రచారం చేయించుకున్నారు. స్టాక్ మార్కెట్లలో కోట్లు సంపాదించారని ప్రచారం చేసుకున్నారు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే తక్కువ కాలంలోనే మంచి రాబడి వస్తుందని అందర్నీ నమ్మించారు. తాము పెట్టిన పెట్టుబడికి కోట్లు సంపాదించామని ఇంకా ఎక్కువ పెట్టుబడి పెడితే ఇంకా ఎక్కువ వస్తుందని..

..మిగతా 2వ పేజీలో →

## జూన్ మొదటి వారంలోనే మంత్రివర్గ విస్తరణ?

**దశ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ నేతలు ఎదురుచూస్తున్న క్యాబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైం ది. జూన్ తొలి వారంలో విస్తరణ కార్యక్రమం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో పలువురు కొత్త నేతలకు మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త మంత్రుల జాబితాను ఖరారు చేసేందుకు ఢిల్లీ వెళ్లారు. అక్కడ ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు రాహుల్ గాంధీతో కీలక చర్చలు జరపనున్నారు. ఈ విస్తరణ ద్వారా పాలనా వ్యవహారాల్లో మరింత సమర్థతను తీసుకురావా లని, అలాగే పార్టీలో సమ తూకాన్ని సాధించాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. సామాజిక వర్గాలవారీగా విశ్లేషణ రాష్ట్ర మంత్రివర్గం లో స్థానం పొందే నేతల పేర్లను కాంగ్రెస్ అధిష్టానం దాదాపు ఖరారు చేసినట్లు తెలిసింది. అయితే తీసుకొనేది నలుగురినా లేక ఐదుగురినా? అనే అంశంపై స్పష్టత రాలేదు. గతంలో గుర్తించిన పేర్లపై మరోమా రు చర్చించారు. ఇందులో మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వాకిటి శ్రీహరి, నిజామాబాద్ జిల్లా నుంచి పి.సుదర్శన్‌రెడ్డి, నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బాలూనా యక్, రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్‌రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వివేక్, కరీంనగర్ జిల్లా నుంచి ఆదిశ్రీనివాస్, మైనారిటీ కోటాలో షబ్బీర్ అలీ, ఆమేర్ అలీఖాన్‌ల పేర్లు ఉన్నాయి.

## దేశవ్యాప్తంగా మళ్లీ విజృంభిస్తోన్న కరోనా వైరస్

**దశ,న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి.

కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీవ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

## పని చేయని పంతంగి టోల్ ప్లాజా స్కానర్

- భారీగా ట్రాఫిక్ జాం

**దశ, నల్గొండ:** హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారి పై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. పంతంగి టోల్ వద్ద టోల్ ప్లాజా స్కానర్ లు సాంకేతికంగా మొరాయించడంతో భారీ గా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనదారుల ఆగ్రహం పెరిగిపోవడంతో టోల్ సిబ్బంది వసూలు చేయకుండా వాహనాలను వదిలిపెడుతున్నారు. విజయవాడ వైపు వెళ్లే వాహనాల ప్రవాహం పెరగడంతో... టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సమయంలో టోల్ వసూలు వ్యవస్థ సాంకేతికంగా మొరాయించడంతో స్కానింగ్ సమస్యలు, గేట్లు సరిగా పనిచేయకపోవడంతో వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోయాయి. వాహనదారులు ఆగ్రహంతో టోల్ సిబ్బందిని నిలదీసారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సాఫ్ట్వేర్ ప్రాబ్లెం కారణంగా ఫాస్ట్ ట్యాగ్ పని చేయకపోవడం, టోల్ సర్వర్ స్పందించకపోవడంతో హనాల రద్దీ పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో జామును



తగ్గించేందుకు సిబ్బంది టోల్ వసూలు లేకుండానే వాహనాలను వదిలిపెడుతున్నారు తరచూ ఇలాగే సమస్యలు తలెత్తుతుండడం పట్ల వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తూ... టోల్ నిర్వహణపై ప్రశ్నలు వేస్తున్నారు. ప్రముఖ హైవేపై ఇలాంటి అవ్యవస్థలు ప్రయాణికుల ఊపిరి పట్టేస్తున్నాయి. అధికారులు, టోల్ నిర్వాహకులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## జ్యోతి మల్హోత్రా, బయ్యాకు సంబంధాలు..!

- ఆరా తీస్తున్న అధికారులు

**దశ, హైదరాబాద్:** ప్రముఖ తెలుగు వ్లాగర్, బైక్ రైడర్, యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అధికారులు చెన్నైలో అరెస్టు చేశారు. సన్నీ యాదవ్ అరెస్టు.. ఒక్కసారిగా అతని స్వగ్రామం నూతనకల్‌లో కలకలం రేపింది. సన్నీ యాదవ్ అరెస్టుపై ఎన్ఐఏ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో బైక్ రైడర్ సన్నీ యాదవ్ ఆచూకీ పై తల్లిదండ్రుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన భయ్యా రవీందర్, అనూష దంపతుల కుమారుడు సన్నీ యాదవ్. చిన్నతనం నుంచే బైక్ లను నడపడం సరదా. ఈ సరదాతోనే వ్లాగింగ్ మీద ఆసక్తి పెంచుకున్నాడు. 2016 నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు బైక్ పై రైడింగ్ చేసి వీడియోలను పోస్ట్ చేసేవాడు. 2019లో 21 రోజుల్లోనే బైక్ పై లద్దాఖ్‌కు యాత్ర చేశాడు. ఆ



యాత్రతో సబ్‌స్క్రైబర్ల సంఖ్య ఒక్క సారిగా మూడు లక్షలకు చేరుకుంది. దాంతో.. పూర్తిస్థాయి వ్లాగర్‌గా మారిపోయి 2019లో నేపాల్‌కు వెళ్లి.. తొలి విదేశీ యాత్రను పూర్తి చేశారు. ఇలా అనతికాలంలోనే బాగా ఫేమస్ అయ్యాడు.. అయితే.. ఈ ఏడాది మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా యూట్యూబర్లు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కారణంగా బయ్యా సన్నీ యాదవ్‌పై మార్చి 5వ నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అదే సమయంలో కొందరు యూట్యూబర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. అయితే సన్నీ యాదవ్ విదేశాల్లో ఉండడంతో పోలీసులు పోలీసులు లుకౌట్ సర్క్యులర్ కూడా జారీ చేశారు. దీంతో సన్నీ యాదవ్ దుబాయ్ నుంచి పాకిస్తాన్ కు వెళ్లాడు. ఆ తర్వాత బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో సన్నీ యాదవ్ తల్లిదండ్రులు హైకోర్టులో ముందస్తు బెయిల్ తీసుకున్నారు.పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిన సమయంలో బైక్ రైడర్, యూట్యూబార్ సన్నీ యాదవ్ పాక్ లోనే ఉన్నాడు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన నేపథ్యంలో భారత్ పాక్ ల మధ్య ఉద్రిక్తతలు నెలకున్నాయి.

..మిగతా 2వ పేజీలో →

దశ
నిజం.. నిర్భయంగా..

02
ఆదివారం
01-6-2025
WWW.
DASHANEWS
.COM




## మురిసిన మే పుష్పం..

ప్రతి ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పం సూర్యాపేట జిల్లా చింతల పాలెం మండల కేంద్రంలో వికసించింది. ఏడాదిలో ఒక్కసారే వికసించే ఈ పుష్పం ప్రకృతి ప్రియులను ఆకట్టుకుంటుంది. మే నెల రాగానే ఈ పుష్పం కోసం అనేక మంది ప్రకృతిని ఆస్వాదించే వారు ఆసక్తిగా ఎదురు చూస్తారు. చింతలపాలెం మండల కేంద్రంలోని షేక్ అబ్బాస్ నివాసం లోని పెరటిలో ఈ పుష్పం తాజాగా పూసింది. ప్రతి సంవత్సరము మే పదిహేను తారీఖున పూసే పువ్వు ఈ సంవత్సరము మే ముప్పై ఒకటిన పూసిందని అన్నారు.. సంవత్సరానికి ఒకసారి మాత్రమే పూచే మే పుష్పాలను గత 26 సంవత్సరాలు గా పెంచుతున్నట్లు ఆయన తెలిపారు.

– దశ , సూర్యాపేట

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

❖ జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్



**దశ , సూర్యాపేట :** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలనీ జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ అన్నారు . శనివారం జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అమర వీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదిక ను పూలతో అందంగా అలంకరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ ఆశోక్ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరిశీలించారు. స్టేజి స్టాల్స్ ఏర్పాట్లకు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వి అప్పారావు, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి ఎస్సీ కార్పొరేషన్ ఎడి శ్రీనివాస్ నాయక్ మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీశ్ రెడ్డి డి టి డి ఓ శంకర్ కార్యాలయ సుదర్శన్ రెడ్డి డిప్యూటీ సీఈవో శిరీష బీడబ్ల్యుఓ నరసింహారావు మిషన్ భగీరథ ఇంజనీర్లు అరుణాకర్ రెడ్డి శ్రీనివాస్ రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు డిపిఓ యాదయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బీజేపీలో కలిసే ప్రసక్తే లేదు..

❖ తేల్చిచెప్పిన ఎమ్మెల్సీ మధుసూదనాచారి



**దశ ,హైదరాబాద్:** బీఆర్ఎస్ బీజేపీలో కలిసే ప్రసక్తే లేదని ఎమ్మెల్సీ మధుసూదనాచారి తేల్చిచెప్పారు బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలవబోతుంది అనే కొంతమంది వ్యక్తులు, కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి మీడియాతో మాట్లాడారు.ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ వ్యతిరేకంగా టీడీపీ ఆవిర్భావం జరిగింది. ప్రతికూల పరిస్థితుల్లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించారు. తెలంగాణ అంటే నక్సలైట్లు అన్న సందర్భంలో కేసీఆర్ పార్టీని పెట్టారు. కాంగ్రెస్, టీడీపీలకు ధీటుగా టీఆర్ఎస్ ఆవిర్భావం జరిగింది. ఇద్దరు బలమైన నాయకులు చంద్రబాబు, వైఎస్ఆర్‌ను కేసీఆర్ ఎదుర్కొన్నారు. తెలంగాణ సాధించి కేసీఆర్ సీఎం అయ్యి అభివృద్ధి చేశారు. బీఆర్ఎస్ పార్టీని బలహీనపర్చాలని కుట్ర పూరితంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలను కాపాడవని ఆయన స్పష్టం చేశారు.కేసీఆర్ సీఎంగా లేనందుకు ప్రజలు బాధపడుతున్నారు. కేసీఆర్ పాలన చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీల రాజకీయ పునాదులు కదులుతాయి. పరిపాలనలో కాంగ్రెస్, బీజేపీ ప్రజల మెప్పు పొందాలి. కేంద్రమంత్రుల భాష, వారి పాలన ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉంది. కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారు. జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఆవిర్భావ వేడుకలు జరుగుతాయి. కేసీఆర్ ఆలోచనలు నాకు తెలుసు. తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగదు. తెలంగాణ ప్రజలు ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుంది.




లోకమాతా అహల్యాబాయ్ హోల్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా శనివారం దిలషుక్ నగర్ లో ఏర్పాటు ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు సామ మహేందర్ రెడ్డి తదితరులు. -( దశ, ఎల్ బి నగర్ )

## పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

**పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన :రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు**

**దశ , రంగారెడ్డి :** పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ శనివారం పదవీ విరమణ పొందిన ఆర్ ఎస్ ఐ పి .వెంకట్ రామ రెడ్డి, కార్ అంబర్పేట్, ఎస్ ఐ, కంట్రోల్ రూమ్ కె.సుందర్ రావు, అహ్మద్ షరీఫ్ , బి .కృప రావు , మురళి కృష్ణ , లకు సీపీ సుధీర్ బాబు రాచకొండ కార్యాలయంలో సన్మానం చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రేవంత్ పాలనలో ప్రజలకే కాదు.. గోవులకు రక్షణ లేదు

❖ వై.సతీష్ రెడ్డి, రెడ్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్



**దశ , రంగారెడ్డి :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలే కాదు మూగజీవాలు కూడా అల్లాడిపోయి ప్రాణాలు వదిలే పరిస్థితి వచ్చింది. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోఒకేసారి 14గోవులుమృతిచెందడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కళ్లకు కడుతోంది. రేవంత్ రెడ్డి సర్కార్ దేవాలయాలను పట్టించుకోవడం లేదని, గోశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని దీని ద్వారా స్పష్టమవుతోంది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు వచ్చిన తర్వాత ఇప్పటికే పలుమార్లు గోశాలలో గోవులు ప్రాణాలు వదిలాయి. అంతేకాదు అక్రమంగా గోవులను అమ్మారు. స్వయంగా ఇందులో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సన్నిహితుల పేర్లు బయటకు వచ్చాయి. అయినా సర్కారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా ఈ విషయాన్ని బయటపెట్టిన వారిపైనే కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు మరోసారి గోవులు ప్రాణాలు వకారణంగ. అయినా కూడా ప్రభుత్వం స్పందించడం లేదు.

మరోవైపు తాను హిందూ ప్రతినిధిగా చెప్పుకుని..గతంలో ప్రతి చిన్న విషయానికి రాద్ధాంతం చేసిన కరీంనగర్ ఎంపీ,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దీనిపై పల్లెత్తు మాట కూడా మాట్లాడకపోవడం దారుణం. రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గోవులు అల్లాడి ప్రాణాలు వదులుతున్నా స్థానిక ఎంపీకి కనిపించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఎన్నికల అప్పుడు దేవుళ్ళ పేరుతో, దేవాలయాల పేరుతో రాజకీయం చేసే ఆయనకు ఈ గోవులు కనిపించకపోవడానికి కారణం ఏంటో బయట పెట్టాలి రాష్ట్ర ప్రభుత్వం మీద.. రేవంత్ రెడ్డి మీద ఉన్న ప్రేమతోనే బండి సంజయ్ కనీసం ఈ ఘటనపై నోరు తెరవడం లేదు. ఇవాళ తనకు సంబంధం లేని విషయాలపై గంటల తరబడి మాట్లాడిన బండి సంజయ్ తన నియోజకవర్గం లోనే జరిగిన ఈ దారుణ ఘటనపై మాట్లాడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కేవలం ఎన్నికల కోసం, ఎన్నికల్లో ఓట్ల కోసం మాత్రమే బండి సంజయ్ దేవుళ్ళ పేరు వాడుతాడని.. దేవుళ్లను మాత్రం పట్టించుకోడని దీని ద్వారా మరోసారి స్పష్టమైంది. బండి సంజయ్ నిజంగానే ధర్మ పరిరక్షకుడు అయితే వెంటనే గోవుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని గోవులను కాపాడాలి. వరుస మరణాలపై ఎంక్వయిరీకి ఆదేశించాలి. గోవుల మరణాలకు ఆలయ అధికారులు కారణమని తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## అత్యాధునిక సదుపాయాలతో గోశాలల ఏర్పాటు



**దశ , హైదరాబాద్:** గోశాలల ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాల డిజైన్ ను సిఎం పరిశీలించారు. అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై సమీక్ష నిర్వహించారు. నాలుగైదు రోజుల్లోగా డిజైన్ ఖరారు చేయనున్నట్లు తెలిపారు. అత్యాధునిక సదుపాయాలతో గోశాలల ఏర్పాటుకు కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో జరగాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా ఉండేలా చేయాలని పేర్కొన్నారు. పశు, వ్యవసాయ వర్శిటీలు, కాలేజీలు, దేవాదాయ భూముల్లో గోశాలలు ఉండాలని అన్నారు. అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని, కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని తెలియజేశారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## జూన్ 2న కొత్త పథకాలు, స్కీములు!

**దశ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవమైన జూన్ 2న వివిధ పథకాలు స్కీములు ప్రారంభించేందుకు సర్కార్ సిద్ధమైంది. మిషన్ 26 డేస్ పేరిట వరుసగా రాజీవ్ యువవికాసం, గ్రామపాలనా అధికారులకు అపాయింట్మెంట్లు, ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం వంటివి చేపట్టనుంది. అలాగే పెండింగ్లో ఉన్నరైతుభరోసా నిధులు విడుదల చేయనుంది. భూసమస్యల పరిష్కారం కోసం జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనుంది.

## రాజన్న ఆలయంలో ఆగని కోడెల మృత్యుఘోష

**దశ, రాజన్న సిరిసిల్ల:** వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశా లలో కోడెల మృత్యుఘోష ఆగడంలేదు. తాజాగా శుక్రవారం రాత్రివరకు మరో ఐదు కోడెలు మృతి చెందాయి. పదుల సంఖ్యలో కోడెలు మృత్యువాత పడుతున్నా దేవాదాయ శాఖ అధికారులు సరిగా స్పందించడంలేదు. కలెక్టర్ ఆదేశాలతో పశు వైద్యాధికారులు పరిశీలన చేసారు. అనారోగ్యంతో మృతి చెందుతున్నాయని నివేదిక ఇచ్చారు. కోడెల మొక్కు ఆదాయం పై ఉన్న శ్రద్ధ కోడెల ఆలనాపాలన పై ఆలయ అధికారులకు లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. 24 గంటల వ్యవధిలో 13 కోడెల మృతి పై సర్వత్రా ఆందోళన నెలకొంది. గోశాలలో కోడెల సంరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని హిందూ సంఘాల డిమాండ్. ఆలయ ఈవో వినోద్ రెడ్డి సెలవు పై వెళ్లారు. .

# గులాబీని దూరం పెట్టేసిన ..

మొదటి పేజీ తరువాయి..

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తాను జైల్లో ఉన్నప్పుడు బిజెపి లో కలుపుతామనీ పార్టీ నేతలు కొందరు చెప్పారు. అయితే బీజేపీలో బీఆర్ఎస్ విలీనానికి నేను అప్పుడే ఒప్పుకోలేదు. ఇప్పుడు ఎందుకు ఆ నిర్ణయాన్ని సమర్థిస్తాను. పార్టీ అధినేత కేసీఆర్ కు తాను లెటర్ రాయడం లో నా తప్పేం లేదన్నారు. తన తండ్రి కేసీఆర్ ను కలిసే అవకాశం వచ్చింది , కానీ కలవలేకపోయాను. ఈ క్రమంలో ఆయనకు కొన్ని విషయాలు స్పష్టం చేసేందుకు లేఖ రాసినట్లు స్పష్టం చేశారు. కేసీఆర్ తనకు అధినేత, గురువు అని.. పార్టీ అధినేతకు తాను గతంలో పలు లేఖలు రాసినట్లు తెలిపారు. కానీ వాటిని వదిలిపెట్టి, కేవలం ఈ లెటర్ బయటికి తెచ్చిన వారు ఎవరు, ఈ కుట్ర వెనుక ఉన్న వారిని పట్టుకోండి అని ఛాలెంజ్ విసిరారు.మంచిర్యాలలో జరుగుతున్న వివాహానికి వెళ్తున్న సందర్భంగా కవిత పెద్దపల్లి పట్టణంలో అయ్యప్ప టెంపుల్ చౌరస్తా వద్ద ఆగారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. పెద్దపల్లిలో ఎమ్మెల్సీ కవితకు పెద్దపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉషఘన స్వాగతం పలికారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్ లు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఆమె తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించినప్పుడు కానీ, యువకులతో ముచ్చటించేప్పుడు కానీ ఎక్కడా బీఆర్ఎస్ కండువా ఆమె మెడలో కనిపించలేదు. మరి ఆమె ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారా? లేక మరిచిపోయారా? అనేది చర్చగా మారింది. మరిచిపోయినా, ఉద్దేశపూర్వకంగా చేసినా_ _ _ కేసీఆర్ గతంలో చెప్పినట్లు అది సీరియస్ మ్యాటరే. సో_ _ _ఏం జరుగుతుందో చూడాలి.

# లక్షకు లక్ష అంటూ..

మొదటి పేజీ తరువాయి..

అందుకే జనాల సొమ్ముతో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నామని చెప్పారు. మొదట్లో పెట్టుబడులు పెట్టిన వారికి ఆకర్షణీయమైన పథకాలతో తిరిగి డబ్బులు ఇచ్చారు. అలా డబ్బులు పొందిన వారు ప్రచారం చేయడమే కాదు.. మరికొంత సొమ్ము వవేసి అక్కడే జమ చేయడం ప్రారంభించారు. కొద్దిరోజులు పోయాక తమ వద్ద వారి సొమ్ము పేరుకుపోయిందని.. అంతా స్టాక్స్ లో పెడుతున్నామని భారీగా పెరుగుతోందని నమ్మిస్తూ వచ్చారు. అయితే కొద్ది రోజులుగా ఎవరికీ డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు. అప్పటికే వీరి మాయమాటలు నమ్మిన సుమారు 1,500 మంది అమాయకులు తమ కష్టార్జితాన్ని ఈ సంస్థలో పెట్టుబడులుగా పెట్టారు. హఠాత్తుగా ఓ రోజు బోర్డు తిప్పేశారు.మదుపర్లకు నమ్మకం కలిగించేందుకు వారికి బాండ్ల రూపంలో కొన్ని పత్రాలను కూడా సంస్థ నిర్వాహకులు అందజేశారు. అవి ఎందుకు పనికి రావని తేలిపోయింది. బాధితుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు వాళ్లెవరు ఇంత ఈజీగా ఎలా మోసం చేశారన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు.

# ఈటెల, హరీష్ భేటీ

మొదటి పేజీ తరువాయి..

అనంతరం వాళ్ళిద్దరూ కేసీఆర్ తో మాట్లాడారని విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యే ముందు వారిద్దరు అనేక విషయాలు చర్చించుకున్నారని.. అత్యంత రహస్యంగా ఈ భేటీ జరిగిందని.. నాడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. వారిద్దరు పైకి ప్రత్యర్థులుగా కనిపిస్తున్నారని.. కానీ లోపల మాత్రం ఒకటేనని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. " కాళేశ్వరం విషయంలో కమిషన్ కు వాస్తవాలు చెప్పి ఈటెల రాజేందర్ మోడీ మనిషి అనిపించుకుంటారా లేదా కెసిఆర్ కు అనుకూలంగా చెప్పి బిజెపి వ్యతిరేకి అనిపించుకుంటారా"అనేది ఈటెల రాజేందర్ తేల్చుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు..కాళేశ్వరం పథకం నిర్మాణంలో ఇష్టానుసారంగా వ్యవహరించారు. అక్రమాలకు పాల్పడ్డారు. దాని ఫలితమే ప్రస్తుతం ఈ పర్యవసనాలు. ఇవన్నీ కూడా ప్రజలకు కనిపిస్తున్నాయి. అందువల్లే కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపింది. తద్వారా నాటి ప్రభుత్వ పెద్దల అవినీతి ప్రజల ముందు బహిర్గతమవుతుంది.. ఇదంతా కూడా మేము కక్షతో చేస్తున్నది కాదు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే కమిషన్ విచారణకు హాజరు కావాలంటున్నది.. ఈ వ్యవహారంలో ఇప్పటికే మామా అల్లుడు తీవ్రస్థాయిలో చర్చలు సాగించారు. చివరికి కమిషన్ ఎదుట విచారణకు హాజరు కాకపోతే ఇజ్జత్ పోతుందని భావించి వస్తున్నారని" మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. మహేష్ కుమార్ సంచలన ప్రెస్ మీట్ తెలంగాణ రాజకీయాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. మరి దీనిపై గులాబీ పార్టీ ఎలాంటి కౌంటర్ ఇస్తుందో.. ఈటల రాజేందర్ వర్గీయులు ఇలాంటి సమాధానం చెప్తారో చూడాల్సి ఉంది.

# జ్యోతి మల్హోత్రా, బయ్యాకు సంబంధాలు..!

మొదటి పేజీ తరువాయి..

దేశంలోని కొందరు యూట్యూబర్లు స్పై గా పనిచేస్తూ భారత రహస్యాలన్నింటినీ పాక్ కు చేరవేస్తున్నారని ఎన్ఐఏ అధికారులు అనుమానించారు. దీంతో దేశంలోని కొందరు యూట్యూబర్లపై ఫోకస్ పెట్టారు. యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా, మరో 11 మందినీ ఎన్ఐఏ అరెస్టు చేసింది. మరికొందరు యూట్యూబర్లపై నిఘా పెంచింది. పాకిస్తాన్ నుండి సన్నీ యాదవ్ రెండు వారాల క్రితం ఇండియా వచ్చాడు. పాక్ లో పర్యటించిన వీడియోలను తన యూట్యూబ్ ఖాతాలో పోస్టు చేశాడు. సన్నీ యాదవ్ తన పాకిస్థాన్ ట్రిప్‌పైనా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నాడు.. ఇదేంది భయ్యా ఇది. ఇదెక్కడ చూడలే. ఓవైపు మనదేశం పాకిస్తాన్.. దాని తీవ్రవాదంతో పోరాడుతుంటే.. నువ్వేమో బైక్ వేసుకుని పాక్‌కు వెళ్లి నీ జీవితాశయం నెవేరిందని తెగ హైప్ ఇస్తున్నావు! ఓవైపు భారత స్త్రీలు తమ సింధూరాలు కోల్పోయి.. క్షోభను అనుభవిస్తుంటే.. నువ్వు పనీర్ రోటీలు తింటూ ఎంజాయ్ చేస్తున్నావు. పాక్ ఉగ్రవాదంతో మనం పోరాడుతుంటే.. వారి దేశంలో సైట్ సీయింగ్ ముఖ్యమైపోయిందా సన్నీ. ఇది ఒకరి ఆవేదన కాదు.. యూట్యూబ్‌లో బయ్యా సన్నీ యాదవ్ పాకిస్తాన్ టూర్ వీడియోల కింద వస్తున్న వందలాది కామెంట్లు. ఇటీవల అతడు తన మోటార్‌బైక్ మీద పాకిస్తాన్ వెళ్లడం పెద్ద ఇష్యూ అయిందిపాక్ వెళ్లి వచ్చిన బైక్ రైడర్ సన్నీ యాదవ్ పై నిఘా ఉంచిన ఎన్ఐఏ అధికారులు ఈనెల 29వ తేదీన చెన్నైలో అరెస్టు చేశారు. పాక్ సందర్శనకు గల కారణాలపై విచారణ జరిపేందుకు ఎన్ఐఏ అధికారులు అతడిని చేసినట్లు తెలిసింది. సన్నీ యాదవ్ అసలు పాకిస్థాన్‌కు ఎందుకు వెళ్లాడు? ఉద్రిక్తతల తరుణంలో శత్రుదేశాన్ని సందర్శించడానికి కారణమేంటి? పాక్ లో ఏయే ప్రాంతాల్లో సన్నీ యాదవ్ సందర్శించాడు..? ఎవరిని కలిశాడు..? ఎందుకు కలిశాడు అనే కోణంలో అతడిని విచారిస్తున్నట్లు సమాచారం.. ఇప్పటికే అరెస్టైన పాక్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కేసులో సన్నీ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.. ఆమెతో సన్నీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా సంస్థలు సన్నీ మొబైల్, కమ్యూనికేషన్ చరిత్రను విశ్లేషిస్తున్నట్లు తెలుస్తోంది..యూట్యూబ్, బైక్ రైడర్ సన్నీ యాదవ్ అరెస్టుపై అతడి తల్లిదండ్రులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 29వ తేదీన చెన్నైలోని తన ఇంటి నుండి ఐదుగురు వ్యక్తులు మఫ్టీలో సన్నీ యాదవ్ ను తీసుకెళ్లారని అతని స్నేహితుడు చెర్రీ చెబుతున్నాడు. సన్నీ యాదవ్ ను దేశద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని చెర్రీ చెబుతున్నాడు. ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేస్తే.. తమకు సమాచారం ఇవ్వాలని అతని తల్లిదండ్రులు కోరుతున్నారు. తమ కొడుకు దేశభక్తి కలిగినవాడని, ఉగ్రవాదులతో ఎలాంటి సంబంధాలు లేవని తండ్రి రవీందర్ వాపోతున్నాడు. కేవలం బైక్ రైడర్ గా మాత్రమే పాక్ ను సందర్శించాడని చెబుతున్నాడు. తన కుమారుడిని ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారా..? లేక మరెవరైనా ఎత్తుకెళ్లారనే ఆందోళనను వ్యక్తం చేశారు. తన కొడుకు ఆచూకీ చెప్పకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని రవీందర్ చెబుతున్నాడు. హైకోర్టులో హెబియస్ కార్పస్ రిట్ వేస్తామని చెప్పారు.